ప్రజాశక్తి

గురువారం 12 సెప్టెంబర్ 2024 8 పేజీలు

కర్నూలు

నంద్యాల

ఉద్యాన పంటలకు
వర్షం దెబ్బ

- అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలు
- తీవ్రంగా నష్టపోయిన ఉల్లి రైతులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లాలో మే, జూన్, జులై నెలల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో పడటంతో రైతులు ఎక్కువగా ఉద్యాన పంటల వైపు ఆసక్తి చూపారు. తీరా పంట చేతికి వచ్చాకా ఈ నెల మొదటి వారంలో కురిసిన వర్షాలకు ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఉల్లి పంటకు అధికంగా నష్టం వాటిల్లింది. దీంతో ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారు...

జిల్లాలో విస్తారంగా వర్షాలు పడటం తో ఉద్యాన పంటల సాగుపై రైతులు దృష్టి సారించారు. మే నెలతో పాటు జూన్, జులై, ఆగస్టు నెలలో కూడా వానలు ఆశాజనకంగా పడటం తో బావులు, బోర్లతో పాటు భూగర్భ జలాలు పెరగడంతో వర్షదార భూముల్లో కూడా చాలాబచోట్ల ఉద్యాన పంటలను సాగు చేశారు. ఇందులో ప్రధానంగా మిర్చి, టమోట, ఉల్లి, ఇతర అన్ని రకాల కూరగాయల పంటలను రైతులు సాగుచేశారు. వీటిలో మొదటి వరుసలో ఉల్లి ఉండగా, ఆ తర్వాత వరుసలో టమోట, ఇతర పంటలున్నాయి. కర్నూలు జిల్లాలో 2022 ఖరీఫ్‌లో 55 వేల ఎకరాల్లో ఉల్లి సాగుకాగా, ఇక గతేడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో 42,500 ఎకరాల్లో సాగైంది. ఈ ఏడాది 50 వేల ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారు. ప్రస్తుత సీజన్‌లో ఉద్యాన పంటల విస్తరణ కార్యక్రమంలో భాగంగా 500 ఎకరాల్లో ఉద్యాన (కూరగాయలు, పండ్ల తోటలు, పూల తోటలు), మరో 250 ఎకరాల్లో ఆయిల్పామ్, అరటి, టమోట, బొప్పాయి. నిమ్మ, చీనీ, పచ్చి మిర్చి, పోగాకుతో పాటు

వార్త 3లో

గణపయ్యకు వీడ్కోలు

- నంద్యాల, ఆదోనిలో గణేష్ నిమజ్జనం

ప్రజాశక్తి - నంద్యాల

ఐదు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. నంద్యాల, ఆదోనిలో బుధవారం నిమజ్జనం చేసి భక్తులు గణపయ్యకు వీడ్కోలు పలికారు. డప్పులు, మేళ తాళాలతో రంగులు చల్లుకుంటూ బాణాసంచా కాలుస్తూ 'గణపతి బప్పా మోరియా' అంటూ పుర వీధుల గుండా వినాయక విగ్రహాలను ఊరేగించారు. నిమర్జనానికి ఏర్పాటు చేసిన ప్రాంతాలకు తరలించి నిమర్జనం చేశారు. నంద్యాల స్థానిక చిన్న చెరువులో మొదటి విగ్రహాన్ని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ నిమజ్జనం చేశారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల చిన్న చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనానికి పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఏర్పాట్లను పూర్తి

వార్త 3లో

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

Bharatgas
भारत पेट्रोलियम
COOK FOOD. SERVE LOVE.
VEERA VENKATA SAI BHARATH GAS AGENCIES

ప్రజాశక్తి దినపత్రిక
44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా
మండల ప్రజలకు, అధికారులకు,
ప్రజాప్రతినిధులకు,
మా శ్రేయోభిలాషులకు
హృదయపూర్వక
శుభాకాంక్షలు....

ప్రొ : మల్లికార్జున రెడ్డి
వీర వెంకటసాయి
భారత్ గ్యాస్ ఏజెన్సీస్, ఆదోని.

ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి దిన ప్రతిక
మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ... మండల జన సైనికులకు,
ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు
ఉప ముఖ్యమంత్రి,
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,
అటవి, పర్యావరణం,
సైన్స్ & టెక్నాలజీ శాఖలు

శ్రీ తెర్నెకల్ వెంకప్ప గారు
జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ

ఎస్.నాసిర్
సబ్‌రిజిస్ట్రార్, కల్లూరు

ప్రజాశక్తి కి
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షంగా ఉంటూ,
ప్రజా సమస్యల పరిష్కారం కోసం
కృషి చేస్తూ అన్ని వర్గాల
ప్రజల మన్ననలు
పొందుతూ 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న ప్రజాశక్తి
మరింత అభివృద్ధి చెందాలని
ఆకాంక్షిస్తూ....

మరియు కార్యాలయ సిబ్బంది
కల్లూరు

చిన్నారి గౌతమ్‌ను పట్టుకుని రోధిస్తున్న తల్లి

గుంతలో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి - రుద్రవరం

కొళాయి కోసం తీసిన గుంతలో పడి చిన్నారి బాలుడు మృతి చెందిన ఘటన చందలూరు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు.. మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన సుబ్బయ్య, మహేశ్వరి దంపతుల కుమారుడు గౌతమ్ (5) ఇంటి ముందు నూతన కొళాయి వేసేందుకు తీసిన గుంతలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. బాలుడిని చూసిన తల్లిదండ్రులు రోధనలు మిన్నంటాయి. గుంతను పంచాయతీ అధికారులు పూడ్చకపోవడంతోనే తమ బిడ్డ మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి బాధ్యులైన అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

కౌలురైతులందరికీ కార్డులు ఇవ్వాలి

ప్రజాశక్తి - మహానంది

కౌలు రైతులకు వెంటనే కౌలు కార్డులు ఇప్పించాలని నంద్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు డి. రాజశేఖర్ అన్నారు. బుధవారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఆయన మండలంలోని గ్రామ వ్యవసాయ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది ఈనెల 15వ తేదీలోగా తప్పనిసరిగా ఈ పంట నమోదు, రైతు ఈ కేవైసీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంట నమోదు చేసినప్పుడు, ప్రతి ఒక్క ఎకరాకు తప్పకుండా, పంట నమోదు చేయాలన్నారు. యూరియా ఎరువులు, ఇతర ఎరువులకు రైతు సేవా కేంద్రం సిబ్బంది వెంటనే మార్క్ ఫెడ్‌కు ప్రతిపాదనలు పంపాలన్నారు. కార్యక్రమంలో ఎఓ బి.నాగేశ్వర రెడ్డి, వివిధ గ్రామాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలం గేట్లు మూసివేత

- జలాశయానికి తగ్గిన నీటి ప్రవాహం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

కృష్ణా పరివాహక ప్రాంతం నుండి శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో ఆనకట్టపై గేట్లను బుధవారం ఉదయం 9 గంటలకు మూసివేశారు. సాయంత్రం మూడు గంటలకు శ్రీశైలం జలాశయానికి ఎగువ సుంకేసుల నుండి 1,10,544 క్యూసెక్కులు, తుంగభద్ర నుండి 31,353 క్యూసెక్కుల నీటితో కలిపి మొత్తం 1,41,897 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నాయి. అదే సమయానికి జలాశయం నీటిమట్టం 884 అడుగులుగా ఉంది. నీటిని నిలువ సామర్థ్యం 210.0320 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుండి పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్‌కు 22,917, హంద్రీనీవా సుజల స్రవంతికి 1680 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నీటిని నిలిపి వేశారు. అలాగే తెలంగాణ పరిధిలోని భూగర్భ జల విద్యుత్తు కేంద్రంలో గడచిన 24 గంటల్లో 16.350 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తూ 37,116, కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో 15.360 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తూ 31,094 క్యూసెక్కుల నీటిని దిగువ సాగర్‌కు 68,210 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

వినాయకునికి ఇరిగెల పూజలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణంలోని బృందావనం కాలనీలో కొలువుదీరిన విఘ్నేశ్వరునికి జనసేన పార్టీ ఆళ్లగడ్డ తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి దంపతులు, తాలూకా యువ నాయకులు ఇరిగెల భరత్ కుమార్ రెడ్డిలు బుధవారం పూజలు నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. వారి వెంట మిద్దె రాంపుల్లయ్య, జనసేన కార్యకర్తలు ఉన్నారు.


పూజల్లో పాల్గొన్న దృశ్యం

హామీలు అమలు చేయాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - మహానంది

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గాజులపల్లె గ్రామంలోని పెద్దమ్మ అరుగు వద్ద రైతాంగ సమస్యలను, రైతు భరోసా కేంద్రాల ద్వారా సిఎం దృష్టికి తీసుకు వెళ్లేందుకు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని, రైతులతో సంతకాలు సేకరించి రైతు సంఘం ఆధ్వర్యంలో సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 120 రోజులు గడిచినా పెట్టుబడి సహాయనిధి రూ.20 వేలు ఇప్పటివరకు విడుదల చేయలేదన్నారు. తెలంగాణ మాదిరిగా ఏపిలో ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును కొనసాగించాలని, జీవో నెంబర్ 22ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది ఖరీఫ్, రబీ సీజన్లో దెబ్బతిన్న అన్ని పంటలకు నష్టపరిహారం, పంటల బీమా విడుదల చేయాలన్నారు. నల్లమల అటవీ ప్రాంతం నుండి బసవపురం చెరువుకు నీళ్లు వచ్చే కాల్వను ఏర్పాటు చేయాలని, చెరువు కింద ఉన్న భూములకు కరెంట్ లైన్ వేళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులందరూ రాజకీయాలకతీతంగా సంతకాల సేకరణలో పాల్గొని, ఆర్‌బికె కేంద్రాల్లో వినతి పత్రాలు సమర్పించాలని, ఈ నెల 25వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాల్లో జరిగే ఆందోళనలో రైతులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటగిరి మద్దిలేటి, రసూల్, సుగాలి రాజశేఖర్ నాయక్, నాగ చంద్రుడు, రైతులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం రూ.20 వేలు వెంటనే ఖాతాలో జమ చేయాలని రైతు సంఘం, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఏపి రైతు సంఘం మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పార్నపల్లి సచివాలయం ఎదుట ధర్నా రైతులో కలిసి నిర్వహించారు.

బేతంచెర్ల : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, రైతులు

బండి ఆత్మకూరు : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, రైతులు

మహానంది : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, రైతులు

ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించే పథకాన్ని వ్యతిరేకించిన కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మీటర్ల బిగింపు పైన ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు, సిఐటియు నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** మండలంలోని బుగ్గానపల్లి గ్రామ సచివాలయం దగ్గర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.సుబ్బరాయుడు, పట్టణ కార్యదర్శి బి. బాల శేఖర్‌లు రైతులతో కలిసి సచివాలయ అగ్రికల్చర్ ఆఫీసర్ రవితేజ, శివప్రసాద్, మహిళా పోలీస్ లక్ష్మీదేవిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు చిన్నయ్య, నారాయణ, శేఖర్,నాగమ్మ, ఎల్ల లక్ష్మి, నాగేంద్రమ్మ, కృష్ణ, సుబ్రహ్మణ్యం, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

- కార్మిక శాఖ అధికారి సారా మార్గెట్

ప్రజాశక్తి - ఆత్మకూర్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్మిక శాఖ అధికారిణి సారా మార్గెట్ అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో 'పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు - చట్టం-2013' అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, అయినప్పటికీ వారు పనిచేసే ప్రదేశాలలో వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆమె వివరించారు. కార్మిక శాఖ నేడు అమలు పరుస్తున్న పథకాల గురించి అంగన్వాడీ సిబ్బందికి ఆమె తెలియజేశారు. అంతకుముందు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శివకుమారి, రమాదేవి, మెప్మా అధికారులు వెంకటేశ్వర్లు, హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ వర్కర్లు

పాఠశాలను ఎంఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని నగళ్లపాడు గ్రామ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి న్యామతుల్లా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల హాజరు పట్టీ, విద్యా బోధన పనితీరు, మధ్యాహ్న భోజన పథకం తీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులను పాఠ్య పుస్తకాల లోని కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు విని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం లలిత కుమారి, ఉపాధ్యాయుడు సయ్యద్ దావూద్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత దూరం

ప్రజాశక్తి - పాములపాడు

పౌష్టిక ఆహారంతో గర్భిణులు, కిషోర బాలికలు రక్తహీనతను అధిగమించవచ్చని సూపర్వైజర్ లలిత ప్రభావతి అన్నారు. బుధవారం మండలంలోని వేంపెంట గ్రామం జడ్పీ హైస్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టిక వారోత్సవాల సందర్భంగా పౌష్టిక ఆహారాలతో చిరుధాన్యాలతో స్టాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కిషోర బాలికలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి, అంగన్వాడీ టీచర్లు రవణ భాయి, హేమలత, పద్మావతి, సువర్ణ, నాగమణి బాయి, మహలక్ష్మి, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, రేష్మ బి పాల్గొన్నారు. **కొత్తపల్లి :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత దూరమవుతుందని ఎంపిపి కుసుమలత, జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో దాసరి మేరి, ఐసిడిఎస్ ఎసిడిపిఓ మంగవల్లి, డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్నలు తెలిపారు. కొత్తపల్లిలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో పోషణ మహా వేడుకలు నిర్వహించారు. పోషకాహారం స్టాల్‌లో ఉన్న చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారంను వారు పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఆశీర్వదమ్మ, వైద్యాధికారులు, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పాములపాడు : పౌష్టిక ఆహారంపై మాట్లాడుతున్న సూపర్వైజర్ లలిత ప్రభావతి

వచ్చాం.. వెళ్లాం.. అంటే కుదరదు

- సమస్యలకు పరిష్కారం చూపాలి : ఎంపిపి

ప్రజాశక్తి - కొత్తపల్లి

ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు వచ్చాం వెళ్ళాం అంటే కుదరదని, సమావేశంలో లేవనెత్తిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని ఎంపిపి కుసుమలత, జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డిలు నిలదీశారు. బుధవారం కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అధికారులు శాఖల వారీగా ఎంపీడీవో దాసరి మేరి ఆధ్వర్యంలో నివేదికలు వివరించారు. అనంతరం ఎంపిపి, జడ్పిటిసి మాట్లాడుతూ సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఎంపీడీవోకు తెలిపారు. కనీసం మూడునెలలకోసారి జరిగే సమావేశంలో పాల్గొనలేని అధికారులు ప్రతిరోజూ విధులకు ఎలా వస్తున్నారని మండిపడ్డారు. కొన్ని శాఖల అధికారులు సమావేశానికి కాలయాపన చేసేందుకు వస్తున్నారని, అలా వచ్చే వారిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. మరి కొంతమంది అధికారులు సంతకాలు చేసి వెళ్లిపోవడంపై ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యంగా కొత్తపల్లి మండలంలో ఎక్కువగా వర్షాల వల్ల రైతుల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రెవిన్యూ, వ్యవసాయ అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం నివేదికలు తయారు చేయాలన్నారు. డిప్యూటీ తహశీల్దార్ పెద్దన్న మాట్లాడుతూ మండలం మొత్తం దాదాపు 6 వేల ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు అధికారులు గుర్తించారని చెప్పారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ జయమ్మ, ఎంపిటిసిలు శివన్న, బాలరాజు, ముబీనా బేగం, రమీజాబీ, సర్పంచులు శోభలత, చంద్రశేఖర్ యాదవ్, మారెన్న, విజయ్ కుమార్, సరస్వతి, జమీలాబీ, బాల ఎల్లయ్య, పిఆర్‌డిఈ ఐకెపి ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య, ఏపీవో రేష్మ, వ్యవసాయ అధికారి మహేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వర రెడ్డి, ఎంఇఒ ఇనాయతుల్లా, వైద్యాధికారులు జబ్బీర్ మహమ్మద్, ఎక్సైజ్ భరత్లాల్ నాయక్, ఉద్యాన శాఖ అధికారి చందన, ఐసిడిఎస్ ఎసిడిపిఓ మంగవల్లి, సూపర్వైజర్ నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం

- ఎస్పీ బిందు మాధవ్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా అందరూ సహకరించాలని ఎస్పీ బిందు మాధవ్ కోరారు. బుధవారం ఎమ్మెల్యే పార్థసారథితో కలిసి ఆదోని వీధుల్లో ఎస్పీ పర్యటించారు. ఎల్ఎల్‌సిలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ఘాట్‌ను పరిశీలించారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు, సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ పూజలో ఎస్పీ పాల్గొన్నారు. కెసి కెనాల్ నీటి ప్రవాహాన్ని, భారీ క్రేన్స్, స్విమ్మర్స్, బోట్లను పరిశీలించారు. అనంతరం టూటౌన్ పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం, ట్రాఫిక్ అంతరాయం వంటివి లేకుండా చూడాలని తెలిపారు. ఆదోని డీఎస్పీ సోమన్న, పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, హోంగార్డు డీఎస్పీ కృష్ణమోహన్, ట్రైనీ డీఎస్పీ ధీరజ్, సిఐలు ప్రసాద్, కేశవరెడ్డి, పవన్ కిశోర్, నల్లప్ప, గంట సుబ్బారావు ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

ఘనంగా స్వర్ణ పల్లకోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో స్వర్ణ పల్లకోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై వచ్చిన భక్తులు స్వామి వారికి వివిధ సేవలు చేయించారు. భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి, మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి శ్రీమఠం సహాయక పీఠర్ఓ హొన్నొళ్లి వ్యాసరాజాచార్ ఆధ్వర్యంలో మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో పల్లకోత్సవం నిర్వహించారు.

మందకృష్ణ ఆశయ సాధనకు కృషి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - కౌతాళం

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఆర్‌పిఎస్ గౌరవాధ్యక్షులు ఆనంద్ రాజు, మండల అధ్యక్షులు గుడికంబాలి ఆనంద్ కోరారు. బుధవారం కౌతాళంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గుడికంబాలి ఆనంద్, మండల అధికార ప్రతినిధులుగా తోవి ఈరన్న, బదినేహాల్ చిన్న, హాల్వి సురేష్, మండల ఉపాధ్యక్షులుగా విజయ్, ఎరిగేరి వీరేష్, మండల ప్రధాన కార్యదర్శిగా రామాంజనేయులు, కోశాధికారిగా రేవన్న, ప్రచార కార్యదర్శిగా టి.గాబ్రెల్, శాంతిరాజు, గౌరవ సలహాదారులు ఎస్.ఆనంద్, సహాయ కార్యదర్శిగా ఉప్పర హాల్ శేఖర్, కౌతాళం పట్టణాధ్యక్షులుగా జగదీష్ చంద్ర ప్రసాద్‌ను ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు, గౌరవాధ్యక్షులు ఆనంద్ రాజు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు దుర్గప్ప ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నాయకులు రాజబాబు, సర్పంచి పాల్ దినకరన్, శంకరప్ప, మోషే పాల్గొన్నారు.

'ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి'

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని ఐరన్ బండ బి సెంటర్ గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. బుధవారం వారు మాట్లాడారు. 12 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకొని మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. ఈ 12 సెంట్ల స్థలాన్ని దర్జాగా అమ్ముకానికి పెట్టారని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులు ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతున్నారు.

గణపయ్యకు వీడ్కోలు

మొదటి పేజీ తరువాయి...

చేశారన్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు చెరువు కట్ట వెంబడి బారికేడ్లు ఏర్పాటు చేశారని, వినాయక విగ్రహాలను ప్రజలు వాహనాలలో చెరువు కట్ట వద్దకు తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిషా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ సభ్యులు గంగిశెట్టి విజయ్ కుమార్, కౌన్సిలర్లు గంగిశెట్టి శ్రీధర్, శ్యామ్ సుందర్ లాల్, చెలం బాబు, నిమ్మకాయల సుధాకర్, మేడ మురళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని పట్టణంలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. వినాయక విగ్రహాలకు గత ఐదు రోజులుగా వివిధ రకాల పూజలు చేసి వాహనాల్లో నిమజ్జనానికి తరలించారు. గణేష్ ఉత్సవాల కేంద్ర కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలో సుమారుగా 650కి పైగానే విగ్రహాలు కొలువైనట్లు తెలిపారు. సాయంత్రం 7 గంటలైనా అక్కడక్కడ విగ్రహాలు తరలి పూర్తిస్థాయిలో నిమజ్జనం పూర్తయ్యేందుకు అర్ధరాత్రి సమయం కావచ్చని అధికారులు చెబుతున్నారు. డిజెకు అనుమతి ఉండడంతో విగ్రహం ముందు నృత్యాలు చేస్తూ యువత కోలాహలం చేస్తూ ముందుకు సాగని పరిస్థితి ఉంది. మున్సిపల్ రోడ్డు, కొత్త ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా నిమజ్జనానికి తరలింపు ఏర్పాట్లు చేశారు. విద్యుత్ అంతరాయం కలగకుండా అసిస్టెంట్ డిప్యూటీ ఇంజినీర్ పురుషోత్తమ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మున్సిపల్ చైర్మన్ శాంత, గుడిసె ఆది కృష్ణమ్మ, రమేష్ యాదవ్, పుర పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ స్వామి, విట్టా రమేష్, చంద్రకాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి హాజరై ఏర్పాట్లను పరిశీలించారు. **కౌతాళం** మండలం వల్లూరు, నదిచాగి, తోవి, కుంటనహాలు, ఉపరహాలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనం నిర్వహించారు. వల్లూరు గ్రామంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్ ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం డప్పు వాయిద్యాలతో, డిజెలతో గ్రామాల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. వల్లూరు, నదిచాగి గ్రామాల్లోని గణపతి విగ్రహాలను తుంగభద్ర నదిలో నిమజ్జనం చేశారు. కుంటనహాలు, తోవి, ఉపరహాల్ గ్రామాల్లోని విగ్రహాలను ఎల్ఎల్‌సిలో నిమజ్జనం చేశారు.

పోటాపోటీగా గణేష్ లడ్డు వేలం

వినాయకుని ముందుంచిన లడ్డు వేలం పోటాపోటీగా సాగింది. పట్టణంలో గణేష్ నిమజ్జనం శోభయాత్ర ప్రారంభమైంది. విహెచ్‌పి కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ముందు ఉంచిన లడ్డుకు బహిరంగ వేలం నిర్వహించారు. బుధవారం వినాయకునికి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లడ్డుకు బహిరంగ వేలం నిర్వహించారు. పోటాపోటీగా సాగిన వేలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి, వైసిపి నాయకులు మహేందర్ రెడ్డి రూ.1.75 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు. వినాయక విగ్రహం ముందుంచిన హుండీకి వేలం నిర్వహించగా పోటాపోటీగా సాగింది. డాక్టర్ విజయ్ కుమార్ రూ.2.10 లక్షలకు దక్కించుకున్నారు. ఎమ్మెల్యే పార్థసారథి ట్రాక్టర్ నడిపి శోభాయాత్రలో స్టెప్పులేసి భక్తులను ఉత్సాహపరిచారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మున్సిపల్ చైర్మన్ శాంత, నాయకులు ప్రతాప్ స్వామి, టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అప్పర బాష, శ్రీనివాసరెడ్డి, జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప, శ్రీకాంత్ రెడ్డి, టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ, కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ రమేష్ యాదవ్, రోటరీ క్లబ్ మాజీ చైర్మన్ సోమశేఖర్ రెడ్డి, దేవిశెట్టి ప్రకాష్, మల్లిక, అక్తర్‌శ్రీ స్కూల్ అధినేత సుధాకర్ రెడ్డి, మేఘనాథ్ రెడ్డి, భరత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, కౌన్సిలర్ సందీప్ రెడ్డి, విట్టా రమేష్, నరేష్ ఆచారి, ముని, ఉపేంద్ర, మనోహరయ్య శెట్టి ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా డీఎస్పీ సోమన్న ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

గణపయ్యలను దర్శించుకున్న ఎంపీ

పట్టణంలో బుధవారం జరిగిన గణేష్ నిమజ్జనం ఉత్సవానికి కర్నూలు ఎంపీ నాగరాజు హాజరయ్యారు. పట్టణంలోని టిజిఎల్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి ఎంపీ చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి బత్తిని కుబేరనాథ్ ఎంపీని సన్మానించారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం ఉత్సవాలు జరుపుకొని మతసామరస్యాన్ని కాపాడుకోవాలని ఎంపీ కోరారు. నాయకులు రంగస్వామి నాయుడు, మల్లికార్జున రెడ్డి ఉన్నారు.

శోభయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ఉద్యాన పంటలకు వర్షం దెబ్బ

మొదటి పేజీ తరువాయి...

మొత్తం 25 రకాల పూలతోట పంటలున్నాయి. అయితే ఈ నెల మొదటి వారంలో వర్షాల కారణంగా ఉద్యాన పంటలు బాగా దెబ్బతిన్నాయి. కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు, ఆదోనితో పాటు మొత్తం 11 మండలాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు లెక్కించారు. ఈ క్రమంలో ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇందులో ఉల్లి రైతులు అధికంగా నష్టపోయారు. పంట చేతికొస్తున్న సమయంలో అధిక వర్షాలు ఉల్లి రైతులను పూర్తిగా దెబ్బతీశాయి. రాష్ట్ర వ్యాప్తంగా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా చేతికొచ్చిన పంటను దాచుకునే గిడ్డంగులు లేక రాత్రింబవళ్లు వర్షానికి తడుస్తూ ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని పంటను కాపాడుకుంటున్న పరిస్థితి రైతులకు నెలకొంది. సాగు చేసిన ఉల్లి పంటలో దాదాపు 70 శాతం పంట ఈ నెల మొదటి వారంలో చేతికి వచ్చింది. ఆ సమయంలో అధిక వర్షాలు కురవడంతో ఉల్లి తడిసి పాడయింది. ఎకరాకు రూ.50 వేల వరకూ రైతులు పెట్టుబడి పెట్టారు. వర్షాల కారణంగా వేరుశనగ పంట సంపూర్ణంగా నష్టం కాగా చేతికొచ్చిన ఉల్లి పంటను దాచుకునే అవకాశం లేక నానా ఇబ్బందులు పడుతూ గిట్టు బాటు కాకపోయినా పంట పొలం వద్దే అమ్ముకానికి సిద్ధపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉల్లి తడిసి పాడవడంతో ఉల్లి పంట మార్కెట్లో క్వింటా రూ.5వేలు దాకా ధర పలుకుతున్నా రూ.3వేల నుండి రూ.3500కే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతుల పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, రైతుల పంటను దాచుకునేందుకు శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని రైతులు, రైతు సంఘాలతో పాటు వామపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన ప్రాంతాలను వెంటనే అధికారులు పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

ఇటీవల కురిసిన వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఎకరాకు కనీసం రూ.10వేలు నష్ట పరిహారం ఇవ్వాలి. ఎకరాకు లక్ష వరకూ పెట్టుబడి పెట్టిన ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలి. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు ఇన్సూరెన్స్ బోనస్ ఇవ్వలేదు. కొన్ని పంటలకు మినహాయిస్తే అన్ని పంటలూ దెబ్బతిన్నాయి. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి.

- జి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

మల్లెల గ్రూప్స్ విరాళాల సేకరణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని జూనియర్ కళాశాల ముందు సామాజిక వేత్త, మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. విజయవాడ వరద బాధితులకు సహాయార్థం బుధవారం స్టాల్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘాల జెఎసి అధ్యక్షులు, జెఎస్‌పి తాలూకా నాయకులు బీసీ.నాగరాజు, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల్ఫ్రెడ్ రాజు మాట్లాడారు. గతంలో కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ఏర్పడిన ప్రకృతి విపత్తుల నేపథ్యంలో తన సొంత ఆర్థిక సహాయ, సహకారాలతో, కొంతమంది దాతల దాతృత్వంతో సేవలు కొనసాగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రకృతి విపత్తులతో అతలాకుతలమైన విజయవాడ ప్రజలకు ఆర్థిక, సహాయ, సహకారాలు అందించాలని స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ స్టాల్‌లో ఆర్థిక, సహాయ, సహకారాలు అందించే దాతలు ముందుకొచ్చి వస్తువులు, బట్టలు అందించాలని కోరారు. జై భీమ్ ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్టిన్, హనుమన్న, ఎంబి.జక్కయ్య, గర్ది దాస్, సతీష్ పాల్గొన్నారు.

విరాళాల సేకరిస్తున్న సభ్యులు

ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

విజయవాడ వరద బాధితుల కోసం ఎపిడబ్ల్యుజెఎఫ్ ఎమ్మిగనూరు శాఖ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. బుధవారం స్థానిక సోమప్ప సర్కిల్‌లో విరాళాలు సేకరించారు. ఫెడరేషన్ అధ్యక్షులు షబ్బీర్ మాట్లాడుతూ... కార్యక్రమానికి సహకరించిన పోలీసు, మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్, దేవేంద్ర మూర్తి, ఇలియాస్, నాగరాజ్, శంకర్, మునీర్, వెంకటేష్, అన్వర్ బాషా, గ్రంధె గిరి, షాహిద్ ఆఫ్రిది, డాక్టర్ వి.రాయల్ బాబు, మహబూబ్, షేక్షా, రఘునాథ్, షేక్షావలీ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమం

- రైతు, కౌలురైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రైతులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాల్లో పాల్గొనాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, మండల అధ్యక్షులు నరసింహులు, కార్యదర్శి లక్ష్మినరసయ్య కోరారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో రైతులు, కౌలు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులకు పెట్టుబడి సహాయం రూ.20 వేలు ఇస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని తెలిపారు. రైతులు, కౌలు రైతుల మద్దతుతో టిడిపి భారీ మెజారిటీతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. టిడిపి అధికారంలోకి రావడంతో తమకు ఇచ్చిన హామీలు అమలు అవుతాయని, తమ కష్టాలన్నీ పరిష్కారం అవుతాయని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచిపోయిందని, పెట్టుబడుల కోసం బ్యాంకులు, ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల చుట్టూ రైతులు, కౌలు తిరగాల్సి వస్తోందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన రూ.20 వేల పెట్టుబడి సహాయం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తక్షణమే రూ.20 వేలను రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. నాయకులు అబ్దుల్లా, రాజేష్, ఇస్సాక్, బద్రి, రాముడు, సుభాన్, మాదన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు హనుమంతు

CHANGE OF NAME

I, SHABBIR AHMAD (Old Name) R/o.H.No:34-200-B, Kummari Street, kurnool dist, AP. 518001, have changed my name as SHAIK SHABBIR AHMAD (New Name) S/o. ABDULLA

దాతృత్వంలో నాగేశ్వరరావు మేటి

- స్వగ్రామం చిగిలి పురోభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఆస్పరి

తన స్వగ్రామమైన చిగిలి గ్రామాభివృద్ధిలో ఎనలేని కృషి చేస్తూ కుంక నాగేశ్వరరావు మండల ప్రజల మన్ననలు పొందుతున్నారు. గ్రామంలో దేవాలయాల అభివృద్ధి, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు గ్రామానికి సింహద్వారం లాంటి ఎన్నో పనులు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. చిగిలి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న నాగేశ్వరరావుపై ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం...

ఆస్పరి మండలం చిగిలి గ్రామానికి చెందిన కుంక జయ రాయప్ప, సరస్వతమ్మ దంపతుల కుమారుడు కుంక నాగేశ్వరరావు. పియుసి వరకు చదివిన ఆయన బెంగళూరులో స్థిరపడ్డారు. అక్కడే ఇండస్ట్రీయల్ గ్యాస్, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్థిరపడ్డారు. బెంగళూరు కెఆర్.పురం బిజెపి ఇన్‌ఛార్జిగా కొద్దికాలం పని చేయడంతో రాజకీయ అనుభవం కూడా ఉంది.

గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి

చిగిలి గ్రామాభివృద్ధిలో నాగేశ్వరరావు పాత్ర ఎంతగానో ఉంది. ఆదోని రోడ్డు నుంచి చిగిలి గ్రామంలోకి ప్రవేశ దారిలో దాదాపు రూ.20 లక్షలతో ముఖ ద్వారం నిర్మిస్తున్నారు. ఆదోని రోడ్డు నుంచి చిగిలి గ్రామంలోకి వెళ్లే రహదారిలో ప్రతి విద్యుత్ స్తంభానికీ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. దాదాపు 2 కిలోమీటర్ల వరకు లైట్లు ఏర్పాటు చేయడంతో రాత్రిపూట గ్రామంలోకి వెళ్లే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంది. 2007లో గ్రామంలో శ్రీకట్లె తిప్పన తాత దేవాలయం అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం అందించారు. గ్రామంలోని శ్రీనాగప్ప, నరసమ్మ అవ్వ దేవాలయానికి రూ.లక్ష, ఆంజనేయ స్వామి దేవా యానికి రూ.లక్ష విరాళం అందించారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం

గ్రామంలో జడ్‌పి పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహంగా బహుమతులు ఇస్తున్నారు. పాఠశాలలో మీటింగులు నిర్వహించుకునేందుకు మైక్ సెట్ సౌకర్యం కల్పించారు. ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులున్న పేద విద్యార్థులకు తన వంతు తోడ్పాటునందిస్తున్నారు. గ్రామాభివృద్ధికి కొంతమంది అడ్డుపడుతున్నా సడలని సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు.

పరిసర గ్రామాభివృద్ధికి తోడ్పాటు

మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు తన వంతు తోడ్పాటు అందిస్తున్నారు. 2010లో బినిగెరి గ్రామ ముఖద్వారానికి రూ.20 వేల విరాళం అందించారు. చిగిలి, బినిగెరి గ్రామాల్లో వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక విగ్రహాల కూర్చోబెట్టే వారికి ఒక్కొక్కరికి రూ.10 వేలు అందించారు.

సహాయం చేయడంలో సంతృప్తి

- కుంక నాగేశ్వరరావు

ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి సహాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంది. ఎంతోమంది శుభ, అశుభ కార్యక్రమాల నిర్వహణ కోసం వచ్చే వారికి తోడ్పాటు అందిస్తా. నా స్వగ్రామమైన చిగిలిని అభివృద్ధి చేయడంలో ఎంతో ఆనందం ఉంది.

ప్రయివేట్ సంస్థలకు అప్పగించరాదు

- డిప్యూటీ తహశీల్దార్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి - ఆస్పరి

డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్‌నెస్ టెస్టులను ప్రయివేట్ సంస్థలకు అప్పగించరాదని సిఐటియు జిల్లా నాయకులు హనుమంతు డిమాండ్ చేశారు. బుధవారం ఆటో కార్మికులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాహనాల రిజిస్ట్రేషన్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్స్, టెస్టింగ్ చేసే ట్రాకులను ప్రయివేట్ సంస్థలకు అప్పజెప్పే విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఆర్‌టిఒ కార్యాలయంలోనే డ్రైవింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిఒ కార్యాలయాలను ప్రయివేట్ సంస్థలకు అప్పజెప్పి ప్రభుత్వాలు బాధ్యత నుంచి తప్పుకుంటున్నాయని మండి పడ్డారు. ప్రయివేట్ సంస్థలకు అప్పజెప్పిన టెస్టింగ్ ట్రాక్‌ను రద్దు చేయాలని కోరారు. లేకపోతే జిల్లాలోని ఎపి ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్‌టిఒ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ గాయత్రికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం సీనియర్ నాయకులు మాణిక్యప్ప, డివైఎఫ్‌ఐ మండల నాయకులు రవి, ఆటో యూనియన్ నాయకులు కుమార్, శ్రీనివాసులు, గోపాల్, సంజీవ, మల్లయ్య, తరుణ్, మహేష్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

రోడ్లు, పారిశుధ్య పనులు ముమ్మరం

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలో త్వరలో జరగనున్న చింతల ముని నల్లారెడ్డి స్వామి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు రోడ్లు, పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టినట్లు సర్పంచి హైమావతి, ఆమె భర్త అడ్వకేట్ చంద్ర శేఖర్ తెలిపారు. బుధవారం గోనెగండ్లలోని దొనకొండ వీధి, చాకలి వీధి, మూడుగుండ్ల వద్ద జెసిబితో చదును చేయించి, డ్రెయినేజీ సమస్యలను తీర్చినట్లు తెలిపారు. అలాగే ప్రజల సౌకర్యార్థం గ్రావెల్ వేసే పనులు కూడా ప్రారంభించామన్నారు. వార్డు సభ్యులు అక్బర్ వలీ, టిడిపి నాయకులు అడ్వకేట్ వెంకటేశ్వర్లు, మదీన, కొత్తింటి ఫక్రుద్దీన్, నూర్ అహ్మద్ పాల్గొన్నారు.

పొలాలకు రస్తా చూపండి

- నగరడోన గ్రామ రైతులు

ప్రజాశక్తి - చిప్పగిరి

తమ పొలాలకు పోవడానికి ఉన్న రస్తాకు ఇబ్బందులు సృష్టిస్తున్నారని, పొలాలకు రస్తా చూపాలని నగరడోన గ్రామ రైతులు కోరారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... దాదాపు 100 మంది రైతులు ఉన్నారని, విత్తనం వేసుకునే సమయం వచ్చిందని, త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ మాట్లాడుతూ... రైతులు పొలాలకు పోవడానికి అడ్డంకులు సృష్టించిన వారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా మాలమహానాడు నాయకులు నిరసన చేపట్టారు. బుధవారం ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ఎం.మధుబాబు అధ్యక్షతన నిరసన చేపట్టారు. ముఖ్య అతిథులుగా జెఎసి నాయకులు మాల నరసన్న, గడ్డం హుస్సేనప్ప, గడ్డం నాగేంద్ర, ఎం.నరసప్ప, మురళీకృష్ణ, రవిచంద్ర, రాజోలప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్సీ ఉప కులాలను విడదీయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి, భీమ్ ఆర్మీ నాయకులు ఆజాద్ చంద్రశేఖర్ చేపడుతున్న దీక్షకు మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. కేంద్రంలోని ప్రధాన పార్టీలన్నీ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. అనంతరం వీఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు. డి.మల్లికార్జున, అగ్రహారం గిరి, మనోహర్, లక్ష్మణ, వెంకటేష్, రంగస్వామి పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పోలీసు అతిథి గృహంలో ఎస్పీ బింధు మాధవ్‌ను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఎస్పీని కలిసి పూల మొక్క అందజేసినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఆదోనిలో అందరి సహకారంతో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. పోలీసుల సలహాలు, సూచనలు పాటించి నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు.

ఎస్పీకి మొక్క అందజేస్తున్న సబ్ కలెక్టర్

వరద బాధితులకు రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆలూరు

విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహాయంగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మహిళా నాయకులు వైకుంఠం జ్యోతిలు రూ.లక్ష విరాళంగా అందించారు. బుధవారం ఎపి సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి సిఎం సహాయ నిధికి చెక్కును అందించారు.

సేవలోనే సంతృప్తి : కమ్మరచేడు గ్రామస్తులు

ప్రజాశక్తి - ఆలూరు

ఆపదలో ఉన్న వారికి సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులోనూ ఉండదని కమ్మరచేడు గ్రామం శ్రీరామ సేన, గ్రామస్తులు తెలిపారు. మండలంలోని కమ్మరచేడు గ్రామంలోని శ్రీరామ సేన యూత్, ప్రజలు కలిసి విజయవాడ వరద బాధితుల కోసం రూ.1.86 లక్షల విలువ చేసే నిత్యావసర సరుకులు 370 కిట్లను సేకరించారు. బుధవారం విజయవాడలోని పాయకపురంలోని వడ కాలనీలో పంపిణీ చేసినట్లు శ్రీరామ సేన యూత్ సభ్యులు హెచ్.రాజా, బి.నరసింహ, పి.షేక్షావలి, జి.నాగరాజు, రంగనాథ్ తెలిపారు. వారు మాట్లాడుతూ... విజయవాడ వరదలో ప్రజలన్నీ కోల్పోయి 10 రోజులపాటు దిక్కుతోచని స్థితిలో బతకారని తెలిపారు. అలాంటి వారికి తోటి మనుషులుగా ధైర్యానిస్తూ తోచిన సహాయాన్ని అందిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నిత్యావసర సరుకుల కిట్లను తీసుకెళ్తున్న గ్రామస్తులు

సామాజిక సేవకు గుర్తింపుగా అవార్డు

ప్రజాశక్తి - ఆదోని

సామాజిక సేవకు గుర్తింపుగా భారత సేవా రత్న అవార్డుకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని వామ్, అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్త తెలిపారు. బుధవారం ఆయన ఆదోనిలో విలేకరులతో మాట్లాడారు. సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం, అవార్డు ప్రదానోత్సవం సందర్భంగా ఈనెల 14న బెంగళూరులోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సముదాయ భవన్‌లో అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. అవార్డుకు ఎంపిక చేసినందుకు సోమలరాజు ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

లింగాకర్షక బుట్టలతో పురుగు నివారణ

- జెడిఎం వరలక్ష్మి

ప్రజాశక్తి - గోనెగండ్ల

గులాబీ రంగు పురుగు నివారణ పురుగు మందులు వాడకం కంటే తక్కువ ఖర్చులో ఎకరాకు 20 లింగాకర్షక బుట్టలను అమర్చుకుంటే వాటి సంతతిని అరికట్టవచ్చని జెడిఎ పి.ఎల్.వరలక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని హెచ్.కైరవాడి గ్రామంలో పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గులాబీ రంగు పురుగు సెప్టెంబర్ మాసంలో వచ్చే అవకాశం ఉన్నందున రైతులందరూ సామాహికంగా లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలని తెలిపారు. హెచ్.కైరవాడి గ్రామంలో 20 ఎకరాల్లో రైతు ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ 20 మంది రైతులకు బుట్టలను ఉచితంగా ఇవ్వడంతోపాటు పొలంలో ఏ విధంగా అమర్చుకోవాలో ప్రదర్శన ద్వారా తెలిపామన్నారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులందరూ తప్పకుండా ఈ కేవైసీతో పాటు పంట నమోదు ఈనెల 15లోపు చేసుకోవాలని సూచించారు. బిటిఎం చక్రవర్తి నాయక్, ఎడిఎ మహ్మద్ ఖాద్రి, ఎఒ హేమలత, ఉద్యాన సహాయకులు స్వామి, గ్రామ పెద్దలు తిమ్మారెడ్డి, గురునాథరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహిస్తున్న అధికారులు

దేవరగట్టులో హుండీ రగడ

ప్రజాశక్తి - హొళగుంద

దేవరగట్టులో హుండీ రగడ మొదలైంది. మాజీ మంత్రి గుమ్మనూరు జయరామ్, టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ కార్యకర్తలను రెచ్చగొడుతూ రాజకీయరంగులు అద్దారు. 'మాజీ మంత్రి గుమ్మనూరు జయరామ్ గుంతకల్లులో ప్రాతినిధ్యం వహిస్తారు. ఇక నుంచి దేవరగట్టు మనదే' అని వీరభద్ర గౌడ్ కార్యకర్తలకు సూచించినట్లు తెలిసింది. 'మేము కూడా టిడిపిలో ఉన్నాం. దేవరగట్టు ఆలయ కమిటీ ఛైర్మన్‌గా నేనే కొనసాగుతాను'ంటూ గుమ్మనూరు శ్రీనివాసులు వారి కార్యకర్తలకు చెప్పుకొస్తున్నట్లు సమాచారం.

మండలంలోని నెరణికి, నెరణికీ తండా కొత్తపేట గుహల్లో వెలసిన శ్రీమాలమల్లేశ్వర స్వామి సన్నిధిలో హుండీ రగడ మొదలైంది. మాజీ మంత్రి గుమ్మనూరు జయరామ్, సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు గత నాలుగేళ్లుగా దేవరగట్టు ఆలయ ఛైర్మన్‌గా వ్యవహరించారు. గత ఎన్నికల్లో గుమ్మనూరు జయరామ్‌కు వైసిపి నుంచి ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతో ఆయన టిడిపిలో చేరి గుంతకల్లు ఎమ్మెల్యే టికెట్ తగ్గించుకున్నారు. దేవరగట్టు పరిసర ప్రాంత మూడు గ్రామాల్లో కొందరు గుమ్మనూరు శ్రీనివాసులుకు వ్యతిరేకంగా 'మీరు ఆలయ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించడానికి వీలు లేదు' అంటూ బుధవారం ఉదయం డీలర్ రామలింగన్న గౌడ్, ఆర్ఎంపి దానప్పతో పాటు మరో 17 మంది కొండ కింద సింహాసన కట్ట దగ్గర ఉన్న రెండు హుండీల డబ్బులను తీసుకెళ్లారు. అందులో ఎంత డబ్బులు ఉన్నాయనేది ఎవరికీ సమాచారం ఇవ్వలేదు. తమ ప్రమేయం లేకుండా హుండీ ఎలా తెరుస్తారంటూ గుమ్మనూరు శ్రీనివాసులు ప్రశ్నించినట్లు తెలిసింది. తానే ఆలయ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నానని, తనను ఎవరూ తొలగించలేదని, మీరు దొంగతనం కలిగినట్లు మీపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కొండపై హుండీని గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామస్తులు, కార్యకర్తలతో కలిసి లెక్కించగా రూ.2.62 లక్షల నగదు ఉన్నట్లు లెక్క తేల్చారు.

హుండీని లెక్కిస్తున్న దృశ్యం

బై బై.. గణేషా..

- గంగమ్మ ఒడిలోకి గణనాథులు
- వైభవంగా నిమజ్జనం వేడుకలు

బనగానపల్లెలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణంలోని మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు బుధవారం వైభవంగా నిమజ్జనం నిర్వహించారు. ఐదు రోజుల నుండి పూజలు నిర్వహించి మండపాల నుండి గణనాథులను తరలించి కైప చెరువులో నిమజ్జనం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు కూడలిలో అల్పాహారాన్ని సీఐ కృష్ణయ్య యాదవ్ భక్తులకు వడ్డించారు. ఆస్థానం దగ్గర ముస్లింలు భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. సీఐ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డి, సభ్యులువంగల పరమేశ్వర రెడ్డి లాయర్ నాగేశ్వర రెడ్డి, సిహెచ్ నాగిరెడ్డి, వినాయక రెడ్డి, కేఎం నాగరాజు, లాయర్ నాగేంద్ర రెడ్డి, కోడి నగేష్ బాబు, కృష్ణా నాయక్, కూరగాయల శేఖర్ తదితరులు పాల్గొన్నారు. **కోవెలకుంట్ల** : కోవెలకుంట్ల పట్టణంలో 50 గణేష్ విగ్రహాలకు పైగా కుందూనదిలో నిమజ్జనం చేశారు. చెక్కభజనలు, భక్తి పాటలు, డాన్సులతో గతంలో ఎన్నడూ చేయని విధంగా పిల్లలు మహిళలు ఎక్కువగా పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని విగ్రహాలు రాత్రి 11 గంటలు దాకా పోలీస్ బందోబస్తు మధ్య నిమజ్జనం చేశారు. **సంజామల** మండలంలో గణేష్ నిమజ్జనం శోభాయాత్ర ఘనంగా కొనసాగింది. ఎస్సై రమణయ్య పోలీస్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. **శ్రీశైలం ప్రాజెక్టు** : సున్నిపెంట కాలనీలో ఘనంగా గణనాథుని నిమజ్జనం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సిఐ చంద్రబాబు పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. **మహానంది** : మండలంలోని తిమ్మాపురం, నంది పల్లె, మహానంది గ్రామాల్లో గణనాథుల నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహానంది గ్రామంలోని ఈశ్వర్ నగర్ కాలనీ, పార్వతీపురం కాలనీ, దేవస్థానం కాలనీలలో, క్షేత్ర ఆవరణలో కొలువైన గణనాథులకు విశేష పూజలు నిర్వహించి ఉద్వాసన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యన్న అరుగు వద్ద ఉన్న వినాయక ఘాటు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. **నంద్యాల రూరల్** : నంద్యాల పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ సెంటర్‌లో బుధవారం వినాయక లడ్డు వేలం నిర్వహించగా పాటలో 1 లక్షా 37 రూపాయలకు అమర్‌నాథ్ పాడి దక్కించుకున్నారు. **ఆళ్లగడ్డ** : ఆళ్లగడ్డ పట్టణంలో గణేష్ నిమజ్జన వేడుకలు వైభవంగా జరిగాయి. ఐదు రోజులుగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాథులు నిర్వాహకులు, భక్తుల నుండి పూజలు అందుకున్నారు. మండపాల్లో కొలువుంచిన వినాయక విగ్రహాలను నాలుగు రోడ్ల కూడలి, టిబి రోడ్డు, పాత బస్టాండ్, మున్సిపాలిటీ కార్యాలయం మీదుగా తీసుకొచ్చి పడకండ్ల సమీపంలోని వకులా నదిలో నిమజ్జనం చేశారు. నాలుగు రోడ్ల కూడలిలో నిమజ్జన వేడుకలను గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసి వేణుగోపాల్, న్యాయవాదులు నీలకంఠేశ్వరం, మురళీధర్ , బోరెడ్డి లక్ష్మిరెడ్డి, ప్రైవేట్ పాఠశాలల తాలూకా అధ్యక్షులు అమీర్ భాష, ఎలక్ట్రికల్ ఏడిఇ రవికాంత్ చౌదరి, త్రినేత్ర మోహన్ రెడ్డి, సిఐలు చిరంజీవి, కంబగిరి రాముడు, రమేష్ బాబు తదితరులు ఉన్నారు. ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ ఆదేశాల మేరకు పోలీసులు బందోబస్తు చేపట్టారు. నిమజ్జనంలో దారి పొడవునా గణనాథుల వెంట కోలాటాలు, చెక్కభజనలు, ప్రత్యేక వేషధారణలో చూపరులకు కనువిందు కలిగించాయి. గణనాథుల వెంట వచ్చే భక్తులకు ప్రసాదాలు అందజేశారు. నిమజ్జనం సందర్భంగా వక్కిలేరు వద్ద ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు, గణేష్ ఉత్సవ కేంద్ర సమితి వారు, ఆళ్లగడ్డ మున్సిపాలిటీ వారు, రెవెన్యూ అధికారులు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గత అనుభవాల దష్ట్యా మద్యం సేవించిన వారిని వక్కిలేరు వద్ద నిమజ్జన కార్యక్రమానికి దూరంగా ఉంచారు. ఇది ఇలా ఉండగా అమ్మవారి శాల లడ్డు ప్రసాదాన్ని నాలుగు రోడ్ల కూడలిలో వేలం వేయగా అధ్యాపకులు గుణశేఖర్ దంపతులు రూ. 15 వేలకు వేలం పాడి దక్కించుకున్నారు.

నంద్యాల రూరల్ : రూ. 1 లక్ష 37 వేలకు వినాయకుని లడ్డు దక్కించుకున్న అమర్నాథ్

కోవెలకుంట్లలో..

మహానందిలో..

ఆళ్లగడ్డలో..

వరద బాధితులకు భారీ ఆర్థికసాయం

- ఆర్థికసాయం అందజేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం

ప్రజాశక్తి - ఆత్మకూరు

విజయవాడ ప్రాంతంలో భారీ వర్షాలతో వరదల్లో చిక్కుకుని విలవిలలాడుతున్న ప్రజలకు ఆర్థిక సహాయం అందించే విధంగా ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడ వరద బాధితులకు ఆత్మకూరు బంగారం షాపుల యాజమాన్యం అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎ రషీద్ ఆధ్వర్యంలో రూ.3,01,116 లక్షల రూపాయల చెక్కును శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి బుధవారం వెల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా బంగారు షాపుల అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ.రషీద్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో బంగారు షాపుల యాజమాన్యం అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. ప్రజలకు సహాయం అందించడంలో అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించిన ఆత్మకూరు బంగారు షాపుల యాజమాన్యానికి, అసోసియేషన్‌కి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆర్ఎం వల్లి, కార్యదర్శి సుభాని భాష, ట్రెజరర్ వల్లి భాష, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్ శేషపాణి, శివపురం తబ్రేష్, వెంకటేష్, ప్రవీణ్ కుమార్, షఫీ, అస్లాం, సుభాని, జబీవుల్లా, వేణుగోపాల్, ఖాదర్ బాషా, సాహెబ్ భాష, మహబూబ్‌తుల్లా, నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఏ రషీద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి రూ.3,01,116 లక్షల చెక్కు అందజేస్తున్న దృశ్యం

గణేష లడ్డును రూ. 1.36 లక్షలకు దక్కించుకున్న టిఈ.కేశన్న గౌడ్

గణేష్ లడ్డును రూ. 1,36,000లకు దక్కించుకున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిఈ.కేశన్న గౌడ్ కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని కొండపేటలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిఈ.కేశన్న గౌడ్ ఇంటి దగ్గర ఐదు రోజుల పాటు ఏర్పాటు చేసిన గరుడ గణేష్ వినాయకుని లడ్డు వేలం పాటలో ఆయన కుటుంబ సభ్యులు టిఈ.సత్యమ్మ, టీఈ.శిరీష, చరణ్, లక్కీలు కలిసి 1 లక్షా 36 వేలకు పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిఈ.కేశన్న గౌడ్ మాట్లాడుతూ గణేష్ లడ్డూను వేలం పాటలో దక్కించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. డోన్ పట్టణంలో ఈసారి ఐదు రోజులపాటు వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మధు, మనిధర్, గరుడ గణేష్ వినాయక బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఆయా సమస్యలను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి 5 సంవత్సరాల పాలనలో ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా వైసిపి నాయకుల అడుగులకు మడుగులు ఒత్తుతు పని చేశారని, దీంతో ప్రజలు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారానికి తమ వద్దకు వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల వింటూ, వినతి పత్రాలు స్వీకరిస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - నంద్యాల : 9వ ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనే కర్నూలు జిల్లా బాల బాలికల జట్లను జిల్లా అసోసియేషన్ సెక్రటరీ కె బాలు బుధవారం ప్రకటించారు. బాల బాలికల జట్లకు పేరుసోముల పెట్రోల్ బంక్ ఓనర్ వెంకటేశ్వర్లు టీ షర్టులను అందజేశారు. బాల బాలికల జట్లకు గురురాజా క్యాంపులో గురురాజా విద్యాసంస్థల డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డి బహూకరించారు. ఈ నెల 13, 14, 15వ తేదీల్లో అన్నవరంలో జరిగే బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లో కర్నూలు జిల్లా నుండి బాల బాలికలు పాల్గొన నున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేష్ బాలు, పిడి ప్రతాప్ పాల్గొన్నారు.

ఎంపికైన జిల్లా జట్టు సభ్యులు

శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ కేంద్రంలో నిమజ్జనం వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో కొలువైన గణనాథుని నిమజ్జన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్‌లో కొలువైన విగ్నేశ్వరుడికి చివరి రోజు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో శ్రీ రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ అధినేత డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి, డైరెక్టర్లు పి.మౌలాలి రెడ్డి, పి.షేక్షావలి రెడ్డి పాల్గొని వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. గణనాథున్ని నంద్యాల చిన్న చెరువు కట్ట వద్ద ఉన్న ఘాట్‌లో నిమజ్జనం చేశారు.

జెండా ఊపి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

మంత్రి నారా లోకేష్‌ని కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

మంత్రి లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఐటి మినిస్టర్ నారా లోకేష్‌ని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌తో అఖిలప్రియ విజయవాడ 47వ డివిజన్లోని బాధితుల నష్టాల గురించి, అలాగే ఆళ్ళగడ్డలోని రాజకీయ విషయాలను చర్చించారు. 47వ డివిజన్లో వరద ప్రభావం తర్వాత వరద బాధితుల కష్టాలు తీర్చేందుకు అక్కడ పర్యటించి ప్రజలకు రేషన్ పంపిణీ చేశామన్నారు. వరద వల్ల కొంతమంది తమ దుకాణాలు, సామగ్రిని కోల్పోయారని తెలిపారు. నష్టపోయిన 66 మంది బాధితుల జాబితాను నారా లోకేష్‌కి ఎమ్మెల్యే అందజేశారు. వారికి ప్రభుత్వ తరపున అవసరమైన సహాయం వెంటనే అందజేయాలని కోరారు. వరద బాధిత ప్రజల కోసం కష్టపడి సేవలందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. అలాగే ఆళ్లగడ్డలోని డిగ్రీ కళాశాలను ఇటీవలే తనిఖీలు చేశానని కళాశాలలో ఎటువంటి మౌలిక వసతి సదుపాయాలు లేవని, కళాశాల ప్రిన్సిపల్ ఇవేవీ పట్టించుకోవడంలేదని నారా లోకేష్‌కి ఎమ్మెల్యే వివరించారు. నారా లోకేష్ సానుకూలంగా స్పందించి ఆళ్లగడ్డకు డిగ్రీ కళాశాల భవనాన్ని మంజూరు చేస్తానని హామీనిచ్చారు.

విద్యుత్ స్తంభాలను ఢీకొట్టిన లారీ

- విరిగి పడిన 3 స్తంబాలు - తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచెర్ల పట్టణంలోని కర్నూలు-నంద్యాలకు వెళ్లే రహదారిలోని రావు బహదూర్ శేషారెడ్డి సర్కిల్లో కరెంటు స్తంభాలను లారీ బుధవారం ఢీకొట్టింది. దీంతో మూడు కరెంట్ ఫోల్స్ విరిగి పడ్డాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు ఆ రహదారులలో వెళ్లే వాహనాలను, ప్రజలను అప్రమత్తం చేయడంతో పెనుప్రమాదం తప్పింది. వెంటనే విద్యుత్తు సబ్ స్టేషన్కు అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేయడంతో బేతంచెర్ల టౌన్ ఎలక్ట్రికల్ ఏఈ మహబూబ్ వలి హుటా హుటిన సిబ్బందితో వచ్చి ఆ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే ప్రత్యామ్మాయ విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందించారు.

నేడు 'సాగునీటి ప్రాజెక్టులు, సమస్యలు'పై సమావేశం

ప్రజాశక్తి - నంద్యాల : రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, సమస్యలు, నీటి హక్కులపై గురువారం నంద్యాల చామకాల్వ దగ్గర వున్న రాజారెడ్డి ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహిస్తున్నామని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు. బుధవారం సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి, పౌరసమాజ బాద్యతలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యాచరణ అంశాలపై జరుగనున్న ఈ సమావేశంలో రాయలసీమ లోని ఎనిమిది జిల్లాల నుంచి ప్రజా సంఘాల నాయకులు, పురప్రముఖులు, రైతులు పాల్గొంటున్నారని చెప్పారు.

ఆసుపత్రిలో చక్కగా పని చేయండి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-సి బెళగల్ : ప్రయివేట్ ఆసుపత్రుల తనిఖీలు ఒక భాగమైతే ముందుగా 24 గంటల ప్రభుత్వ ఆసుపత్రిలో చక్కగా పని చేయడం నేర్చుకోవాలని డిఎంహెచ్ఒ భాస్కర్ ప్రభుత్వ వైద్యాధికారులకు సూచించారు. బుధవారం బెళగల్ లోని 24 గంటల ఆసుపత్రిలో తనిఖీలు చేపట్టి దినసరి ఓపి రికార్డులను, హాజరును వైద్యులు మిథున్ రెడ్డి సమక్షంలో పరిశీలించారు. వైద్యులు వేళలు పాటించాలని, నాడి పట్టి తగిన వైద్యం అందిస్తేనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. ప్రయివేట్ ఆసుపత్రుల తనిఖీలు చేపట్టి ప్రాథమిక వైద్యం మాత్రం అందించేలా అవగాహన కల్పించాలని, రోగులకు అందుబాటులో ఉండాలని వైద్యులకు సూచించారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - వెలుగోడు

రవాణా రంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం నిర్వహిస్తున్న ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఈ నెల 28, 29, 30 తేదీలలో నంద్యాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సులో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, ఆటో, లారీ, స్కూల్ బస్, హైర్వర్స్, లైట్ వెహికల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం కోరారు. బుధవారం వెలుగోడు పట్టణంలో కార్మికులతో కలిసి సిఐటియు నాయకులు సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి, రాష్ట్రానికి గుండెకాయ లాంటి రవాణా రంగంపై పాలకులు పగ పట్టినట్లు జీవో 21 ద్వారా ఆర్టిఏ చలానా ఫీజులు, జరిమానాలు, రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంచుతున్నారని, ఇప్పుడున్న చార్జీలపై అదనంగా 25 శాతం పెంచడం వల్ల రవాణా రంగంపై వేలకోట్ల రూపాయల అదనపు భారం పడిందన్నారు. పెరిగిన భారాలు భరించలేక చిన్నాచితక ఓనర్ కం డ్రైవర్లు, ఆటో కార్మికులు వాహనాలను నమ్ముకుని బతికే పరిస్థితి లేదన్నారు. రోజంతా ఆటోలు నడిపినా కంతులు చెల్లించలేని డ్రైవర్లు నెలలు తరబడి కుటుంబాలకు దూరమై అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కనీస జీతం కూడా ఇంటికి తీసుకుపోలేని పరిస్థితుల్లో లారీ డ్రైవర్లు ఉన్నారని తెలిపారు. అలాగే నూతనంగా ప్రవేశపెట్టిన భారత న్యాయ సంహిత చట్టంలో ఉన్న సెక్షన్లను 106(1/2) వెంటనే రద్దు చేయాలని, రవాణా రంగ కార్మికులకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన డ్రైవర్ల అందరికీ నెలకు రూ. 6 వేలు పింఛన్ ఇవ్వాలని, జీవో 21 ద్వారా ఈ చలానా విధానాన్ని రద్దు చేయాలని, హైవే దారుల వెంట విశ్రాంతి భవనాలను ఏర్పాటు చేయాలని, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని తదితర సమస్యల కోసం జరిగే ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు వెలుగోడు మండల అధ్యక్షులు వి నాగమోహన్, ఆటో వర్కర్ యూనియన్ నాయకులు నాగన్న, వలి, చెన్నయ్య, ప్రవీణ్, జాకీర్, సురేంద్ర, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు, కార్మికులు

ఉపాధి పనులు గడువులోగా పూర్తి చేయండి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఎంపీడీవోలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన లేబర్ బడ్జెట్, 100 రోజుల పనిదినాల కల్పన, హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులు, సంస్థాగత ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాంటేషన్ పనులు, ఫారం పాండ్స్, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, పశుసంపద షెడ్లు, ట్రెంచ్ పనుల ప్రగతి లక్ష్యాలపై డ్వామా పిడి రామచంద్రారెడ్డితో కలసి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లేబర్ బడ్జెట్ మొబలైజేషన్‌లో జూపాడు ంగ్లా, కొత్తపల్లి, మిడుతూరు, పాములపాడు తదితర మండలాలు లక్ష్యసాధనలో వెనుకబడి వున్నాయని, మూడు రోజుల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాంటేషన్‌కు సంబంధించి మిడుతూరు, ప్యాపిలి, డోన్, బేతంచర్లలో లక్ష్యాన్ని చేరుకోలేదని, ఈ వారంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం పాండ్ల తవ్వకంలో కొలిమిగుండ్ల, ఉయ్యాలవాడ తదితర మండలాల్లో పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి ఎపీడీలు ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తూ పనుల వేగవంతానికి కృషి చేయాలన్నారు.

జాతీయ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - పగిడ్యాల

జాతీయస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలకు మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈనెల 1న నరసరావు పేటలో జరిగిన రాష్ట్రస్థాయిలో ఫ్లోర్ బాల్ పోటీలలో విజయం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఈనెల 27, 28, 29 తేదీలలో చెన్నైలో జరుగు జాతీయ స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందుకు ఆ పాఠశాల ప్రిన్సిపల్ వెంకటరమణమ్మ, ఉపాధ్యాయులు జేఎల్ శారద, పిజిటి అనురాధలు విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయురాలను అభినందించారు. జాతీయ పోటీలలో మొదటి బహుమతి సాధించాలని ఆకాంక్షించారు.

జాతీయ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు



పాముతో తలపడుతున్న పిల్లి

పాముతో తలపడిన పిల్లి

- పారిపోయిన పాము

ప్రజాశక్తి - చాగలమర్రి : ఈ ప్రపంచంలో ముంగిసలను తప్ప ఏ జంతువునైనా చంపగల జీవులు పాములు. అయితే తాజాగా ఒక విషపూరితమైన పాముతో ఒక పిల్లి వీరోచితంగా తలపడి ఓడించిన దృశ్యం చాగలమర్రి పట్టణంలోని మహబూబ్‌వలి కాలనీలోని వైసిపి కార్యాలయం వద్ద బుధవారం చోటుచేసుకుంది. ఈ రెండు జీవుల మధ్య జరిగిన భీకరమైన పోరాటం వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఓ పాము ఇంటి ముందు వెళ్తుండగా పిల్లి దాని తోక మీద గట్టిగా కొట్టింది. పాము ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పడగ విప్పి యుద్ధానికి సై అంది. రెప్పపాటు సమయంలోనే పిల్లిని కాటేయడానికి ప్రయత్నించింది. పిల్లి భయపడకుండా ఎదురుదాడికి దిగింది. సుమారు 40 నిమిషాల పాటు రెండింటి మధ్య ఘర్షణ జరిగింది. పిల్లి గోళ్ళతో గట్టిగా పాముపై రక్కడంతో తట్టుకోలేక అది అక్కడి నుండి సరసరా వెళ్ళి పోయింది.

కాటసాని ప్రసాద్ రెడ్డికి మాతృవియోగం

ప్రజాశక్తి - అవుకు/బనగానపల్లె

వైసిపి నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి మాతృమూర్తి కాటసాని ఈశ్వరమ్మ (73) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. అవుకు మండలంలోని గుండ్ల సింగవరం గ్రామంలో కాటసాని ఈశ్వరమ్మ మృతదేహానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని జయమ్మలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాటసాని కుటుంబానికి పెద్ద దిక్కు అయిన కాటసాని ఈశ్వరమ్మను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు, కాటసాని ప్రసాద్ రెడ్డి, కుటుంబ సభ్యులు, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కాటసాని ఈశ్వరమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని దంపతులు

ఆంధ్ర-కర్ణాటక కలుపుతూ తుంగభద్రపై బ్రిడ్జి

- ఇరు రాష్టాల ప్రజాప్రతినిధుల చర్చలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

ఎపి, కర్ణాటకను అనుసంధానం చేసే కుంబులు నూరు, చిగిలిపర్వి మధ్యన తుంగభద్రనదిపై రిజర్వాయర్‌ను, మంత్రాలయం నుండి పంచముఖికి వెళ్లే మార్గం సులువుగా రాకపోకల కోసం నది మధ్యన బ్రిడ్జ్ , ఆనాకట్టను నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులతో కర్నూలు జిల్లా స్టేట్ గెస్ట్‌హౌస్‌లో బుధవారం చర్చలు జరిపారు. కర్ణాటక ఇరిగేషన్ మినిస్టర్ బోసరాజు,రాయచూర్ ఎంపీ కుమార్‌నాయక్ ,కర్నూలు ఎంపీ పంచాలింగల నాగరాజు , మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి , కర్నూలు, రాయచూర్ జిల్లాల ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ కట్టబోతున్న రిజర్వాయర్ నుండి సాగునీరుకు కూడా వీలైనంత ఎక్కువగా మంత్రాలయం రైతుల కోసం ఇవ్వాలని ఇరిగేషన్ మంత్రిని కోరారు. దానికి మినిస్టర్ బోసరాజు సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రుల దృష్టికి తప్పకుండా తీసుకెళ్తామని రాఘవేంద్ర రెడ్డి చెప్పారు. మంత్రాలయం నియోజకవర్గ కరువును, వలసలను తగ్గించడానికి ప్రజలకు తాగు , సాగునీరు అందించే విధంగా రిజర్వాయర్ నుండి కాలువలను స్పష్టంగా డిసైన్ చేయాలని కర్నూలు జిల్లా ఇరిగేషన్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ కబీర్ బాషా, ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, ఇతర అధికారులు జనసేనా నాయకులు హర్షద్, నాగరాజు పాల్గొన్నారు.

చర్చిస్తున్న ప్రజాప్రతినిధులు

కలెక్టర్‌కు సిఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న మెప్మా పిడి, తదితరులు

సీఎం సహాయనిధికి రూ.13.80 లక్షలు

మెప్మాసిబ్బందికి కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వరద బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధికి ఉమ్మడి కర్నూలు జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ–మెప్మా పిడి నాగశివ లీల, , మెప్మా కార్యాలయ సిబ్బంది తరపున విరాళంగా రూ.13,80,100 చెక్కును జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ సీఎం సహాయనిధికి చెక్కును అందజేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లాల మెప్మా పిడి నాగశివ టిపిఆర్ఓ వెటంకటలక్ష్మి, ఏవో మాసూంబాషా, సిఎంఎం మురళి, , పట్టణ మహిళా సమైక్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న కేశవరెడ్డి

కేశవరెడ్డిలో ఘనంగా జోనల్ క్రీడోత్సవాలు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

నగరంలోని కేశవరెడ్డి పాఠశాలలు తమ ఏడు బ్రాంచీలలోని 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు అంతర్గత క్రీడా పోటీలు నగరం లోని అవుట్ డోర్ స్టేడియంలో బుధవారం ఘనంగా ప్రారంభించారు. ప్రారంభ నృత్య గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఐదు వందల మంది విద్యార్థులతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ స్టేడియంలో వున్న వీక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్. కేశవరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువులతో పాటు క్రీడలకు కూడా ఉన్నత స్థానాన్ని ఇస్తున్నాయనడానికి ఈ "క్రీడోత్సవాలే " నిదర్శనమన్నారు. విద్యార్థులు నిరంతరం చదువులే కాకుండా క్రీడలలో రాణించేలా వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి "ఉత్తమ క్రీడాకారులుగా" తీర్చిదిద్దడంలో తమ పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్పీల బకాయి వేతనాలు చెల్లించాలి

- లేకుంటే పిడి కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీల 6 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, చెల్లించకపోతే పిడి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆర్పీల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ ఉమాదేవి హెచ్చరించారు. ఆర్పీల సంఘం జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో పిడికి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లగా పిడి అందుబాటులో లేకపోవడంతో ఏవోకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఆరు నెలల వేతనాలు బకాయి ఉండడం చేత చాలామంది ఆర్పీల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేవలం ఆర్పీ లకు వచ్చే వేతనాలతోనే జీవనం సాగిస్తున్న వారు కూడా ఉన్నారని తెలిపారు. రోజువారిగా పెరిగే ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. పిల్లలను చదివించాలన్నా, పోషకాహారం అందించాలన్నా కరెంటు బిల్లులు చెల్లించాలన్న మాకు వచ్చే వేతనము సరిపోవటం లేదు కావున మా సమస్యను ఎండి దృష్టికి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలన్నారు. పెండింగ్ వేతన వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. మహిళామార్ట్ కువచ్చిన లాభాలు ప్రతి టిఎల్ఎఫ్ లేదా ఎస్ఎల్ఎఫ్ ఖాతాలకు జమ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు పి. రుద్రమ్మ, ఎస్ షబానా, నాయకులు సుజాత, ప్రసాద్, శ్రీదేవి, సుజాత, కైరున్, స్వాతి, సి మంజుల, బి జ్యోతి, ముంతాజ్ లలిత, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

అనుభవజ్ఞుడు చంద్రబాబు

శాఖ మంత్రి టి.జి భరత్

వరద బాధితులకు 8 వేల నిత్యావసర కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఎలా ఆదుకోవాలో తెలిసిన అనుభవజ్ఞుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. విజయవాడలోని ఊర్మిళానగర్‌లో వరద బాధితులకు మంత్రి టిజి భరత్ నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. టిజి భరత్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలందరూ కలిసి 8 వేల నిత్యావసర కిట్లను విజయవాడకు తీసుకొచ్చారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, నాయకులతో కలిసి వరద బాధితులకు నిత్యవసర సరుకుల కిట్లను మంత్రి అందజేశారు. వరద బాధితుల వద్దకు వెళ్లి మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపున అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. టిజి భరత్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలందరూ కలిసి రూ.80 లక్షలు విలువచేసే 8 వేల కిట్లను తయారుచేయించామన్నారు. ప్రతి కిట్‌లో 5 కేజీల బియ్యం, కిలో కందిపప్పు కిలో ఉప్మారవ్వ, కిలో గోధుమపిండి, కిలో నూనె, సర్ఫ్ ప్యాకెట్, సబ్బు, జీలకర్ర, ఆవాలు, చింతపండు ఉంటాయని తెలిపారు. విజయవాడలో వరదలు రావడం ఎంతో బాధాకరమన్నారు. సిఎం స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితులను పర్యవేక్షించిన గొప్ప నాయకుడు అని మంత్రి టిజి భరత్ కొనియాడారు. వరదల నుండి ప్రజలను రక్షించేందుకు చంద్రబాబు నాయుడు సైనికుడిలా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బివి జయనాగేశ్వరరెడ్డి,కెఇ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, ఎమ్మెల్సీ బిటి నాయుడు, కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, వీరభద్ర గౌడ్, నాగేశ్వర్ యాదవ్, తుగ్గలి నాగేంద్ర, కార్పొరేటర్ పరమేష్, కర్నూలు జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు కిట్లను పంపిణీ చేస్తున్న టిజి.భరత్, తిక్కారెడ్డి

పాత పద్ధతిలో లైసెన్సులు ఇవ్వాలి

ఓర్వకల్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆటో డ్రైవర్లు నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పాత పద్ధతిలోనే డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి షాజహాన్ డిమాండ్ చేశారు. బుధవారం ఓర్వకల్లు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపి ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షాజహాన్‌తో పాటు వ్యవసా కార్మిక సంఘం జిల్లా నాయకులు బి.నాగన్న మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకుని వచ్చిన డ్రైవింగ్ లైసెన్స్ జారీలో అనేక లోపాలు ఉన్నాయన్నారు. నూతనంగా తీసుకుని వచ్చిన లైసెన్సులలో నూతన విధానంతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందుకే వెంటనే ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.

గూడూరు: డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను, ప్రైవేటు సంస్థలు చేస్తున్న సెన్సార్ ఫిట్నెస్ ట్రాక్‌లను వెంటనే నిలిపివేయాలి సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గూడూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె. మోహన్, ఆటో వర్కర్స్ యూనియన్ మండల నాయకులు ఎ. రాజు మాట్లాడుతూ ఇప్పటికే ఆటో కార్మికులు కరోనా వలన, పెట్రోల్, డీజిల్, జీఎస్‌టి ధరల వలన ఆర్థిక భారాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం తెచ్చిన మోటార్ వాహనాల యాక్ట్ (జీవో 21) పోలీసుల జరిమానాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనికి తోడు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉంటామని, ఆటో కార్మికులతో ఓట్లు వేయించుకొని నేడు అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికుల జీవన ప్రమాణాలకే ఎసరు పెట్టడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. కార్యక్రమంలో రాముడు, గంగన్న, సుందర్ రాజు, అంజి, మహేష్, రవి, యేసు, రాజశేఖర్, ఆటో కార్మికులు పాల్గొన్నారు,

ఓర్వకల్లులో ఆటో డ్రైవర్లు నిరసన

ఎరువుల, మందుల దుకాణాలలో తనిఖీ

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ లోని ఆయా ఎరువుల, మందుల దుకాణాలను ఎఒ మల్లేష్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. స్టాకు బోర్డును, బిల్లుల రికార్డులను పరిశీలించి ఈ పాస్ యంత్రానికి సరిపోయేలా అమ్మకాలు జరగాలని పేర్కొన్నారు. ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు.

తనిఖీ చేస్తున్న ఎఒ మల్లేష్‌కుమార్

కొత్త మెడికల్ కాలేజీల అనుమతి సాధించలేని చంద్రబాబు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన మెడికల్ కాలేజీలకు(పాడేరు మార్కాపురం ఆదోని మదనపల్లె పులివెందుల) అనుమతులు సాధించలేని చేతగాని సీఎంగా చంద్రబాబు నాయుడు చరిత్రలో మిగిలిపోయారని సిపిఎం కర్నూలు నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ బుధవారం పత్రిక ముఖంగా తెలిపారు. మన పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్మించిన అన్ని వైద్య కళాశాలలకు అనుమతులు సాధించాడని, కేంద్రంలో ఉండే బిజెపి కూటమిలో జతకట్టి ఎపిలో అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు 5 కళాశాలలకు అనుమతులు సాధించలేక పోవడం చేతకానితనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. వైద్య విద్యను కూడా ప్రైవేట్ పరం చేయాలని చంద్రబాబు నాయుడు తహతహలాడుతున్నట్లు అర్థమవుతుందన్నారు. పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం చేసే విధంగా ఆయన వ్యవహారం ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో కూడా 50 శాతం సీట్లు బి కేటగిరి, సి కేటగిరీ కింద ఇవ్వడం డబ్బు లేని నిరుపేదలకు వైద్య విద్యను దూరం చేయడం తప్ప ఇంకొకటి కాదని విమర్శించారు. గత ప్రభుత్వం 17 కొత్త వైద్య కాలేజీలకు అనుమతులు సాధించి నిర్మాణాలు మొదలుపెడితే ఈ ప్రభుత్వం నిర్మాణాలు పూర్తి కావస్తున్న ఐదు కళాశాలలకు అనుమతులు సాధించలేని దద్దమ్మ ప్రభుత్వంగా ముద్ర వేసుకున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన పులివెందుల కళాశాల బాధ్యతలు, నిర్వహణ మావల్ల కాదని రాతపూర్వకంగా రాసిచ్చిన లేఖను వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు. ఆదోని ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం ఆపివేయాలని ఇచ్చిన జీఓను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిచో రాయలసీమ ప్రాంత వాసులు ఐదేళ్ల తర్వాత టిడిపిని ఇంటికి సాగనంపుతారని గుర్తు చేశారు.

ప్రశాంతంగా లా సెమిస్టర్ పరీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న లా సెమిస్టర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలకు మొత్తం 39 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 31 మంది హాజరు హాజరయ్యారు. ఎనిమిది మంది గైర్హాజరయ్యారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పెంపు

ఓపెన్ స్కూల్లో టెన్త్ , ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సంబంధించిన గడువు పెంచామని జిల్లా విద్యాశాఖ అధికారి కె. శామ్యూల్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 15 వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారన్నారు.

స్పెషల్ సప్లమెంటరీ ఫీజు చెల్లింపు

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో 2015 నుండి 2018 వరకు డిగ్రీ కోర్సు పూర్తి చేసుకోవాలని అభ్యర్థులు స్పెషల్ సప్లమెంటరీ చెల్లింపుకు అవకాశం కల్పించినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ 5లోగా పరీక్ష ఫీజు చెల్లింపుకు గడువు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని డిగ్రీ కోర్సు పూర్తి చేసుకొన్న అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హత్య కేసు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

మతిస్థిమితం లేని వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితులను అరెస్టు చేశామని కర్నూలు నాలుగో పట్టణ సీఐ మధుసూదన గౌడ్ తెలిపారు. సిఐ కథనం మేరకు... ఈనెల 7న రాత్రి సుమారు 9.00 గంటల సమయంలో ఎలుకూరు బంగ్లా వద్ద జరిగిన ఘటనలో వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన బోయ లోకేష్‌ను కాలనీకి చెందిన గాడి అశోక్ కుమార్ అలియాస్ అశోక్, రెడ్డి పోగు జగదీష్ చంద్రబోస్ అలియాస్ జగదీష్ 10న సాయంత్రం ఐదు గంటల సమయంలో సంతోష్ నగర్ జంక్షన్ వద్ద అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన ఒక ఎరుకలి కత్తి, ఒక కొడవలిని స్వాధీన పరుచుకొన్నారు. ముద్దాయిలను బుధవారం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు వన్ డిపో పరిధిలోని గ్రామాలకు సంబంధించిన రవాణా సమస్యల పరిష్కారం కోసం సలహాలు సూచనలు స్వీకరించుటకు గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల మధ్య డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వన్ డిపో మేనేజర్ కే. సుధారాణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులు 9959225805 నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని కోరారు.

వరద బాధితులకు లక్ష విరాళం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ కేంద్ర శాఖ విజ్ఞప్తి మేరకు కర్నూలు జిల్లా శాఖ వరద బాధితులకు రూ.లక్ష విరాళం సేకరించి పంపినట్లు ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం యాకోబు బుధవారం ప్రకటనలో తెలిపారు. సహకరించిన జిల్లా అధ్యక్షులు ఏ రామలింగం, జిల్లా కార్యదర్శి ఎల్ విజయభాస్కర్, కోశాధికారి ఎస్‌కె కాజా మోహిదిన్, సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

'ఉపాధి' పనులపై కలెక్టర్ ఆగ్రహం

25వ స్థానంలో జిల్లా
హౌసింగ్ లే అవుట్లను పరిశీలించాలి
తుగ్గలి అధికారులకు షోకాజ్ నోటీసులు
జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధి హామీ పనుల కల్పనలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా 25వ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కువగా పనులు కనిపించేందుకు అవకాశం ఉన్నా పనులు పెట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు. తుగ్గలి మండలంలో గతవారం జీరో శాతం నమోదు కావడం పట్ల సంబంధిత అధికారులందరికీ షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి ఉపాధి హామీ, హౌసింగ్ తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులు కల్పించడంలో వెనుకబడి ఉండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజల వ్యక్తిగత అవసరాలు, కమ్యూనిటీ అవసరాలను గుర్తించి జాబితా తయారు చేయాలన్నారు. కర్నూలు క్లస్టరులో వెల్దుర్తి, కృష్ణగిరి, కర్నూలు, ఓర్వకల్లు మండలాల్లో పనులు కల్పించడంలో వెనుకబడి ఉన్నారని, పురోగతి సాధించేలా చూడాలని ఆదేశించారు. థర్డ్ ఆప్షన్ కింద ఉన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలు పిడి హౌసింగ్‌లను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, హౌసింగ్ పిడి సిద్ద లింగమూర్తి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి సలీం బాష, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాష

18 వరకు జోగులాంబలో రైళ్లు ఆగవు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్ : శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ హాల్ట్ రైల్వే స్టేషన్లో జరుగుతున్న ప్లాట్‌ఫారం అభివృద్ధి పనుల వల్ల ఈ నెల 12 నుంచి అనగా నేటి నుంచి 18వ తేదీ వరకు ఈ స్టేషన్లో రైళ్లు ఆగవని దక్షిణ మధ్య రైల్వే ప్రజా సంబంధాల ముఖ్య అధికారి ఎ.శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

స్టేషన్లో ఆగని రైళ్ల వివరాలు: 17252 కాచిగూడ - గుంటూరు, 17251 గుంటూరు - కాచిగూడ, 17028 కర్నూలు సిటీ - హైదరాబాద్ హంద్రీ ఎక్స్‌ప్రెస్, 07671 గుంతకల్ - బోధన్, 17254 ఔరంగాబాద్ - గుంటూరు, 17023 సికింద్రాబాద్ - కర్నూలు సిటీ తుంగభద్రా ఎక్స్‌ప్రెస్, 17024 కర్నూలు సిటీ - సికింద్రాబాద్ తుంగభద్రా ఎక్స్‌ప్రెస్, 07670 కాచిగూడ - గుంతకల్ 17253 గుంటూరు - ఔరంగాబాద్, 17027 హైదరాబాద్ - కర్నూలు సిటీ హంద్రీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు జోగులాంబ స్టేషన్‌లో ఆగవు.

అంతర్‌పాఠశాలల హ్యాండ్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ, పిఇటిలు, నిర్వాహకులు

క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

-భవిష్యత్తులో కర్నూలు క్రీడా రాజధాని
-అంతర్ పాఠశాలల హ్యాండ్ బాల్ క్రీడా పోటీలను ప్రారంభించిన డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

భవిష్యత్తులో కర్నూలు నుంచి అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదుగుతారని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ సూచించారు. కర్నూలు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఏర్పాటుచేసిన అంతర్ పాఠశాలల హ్యాండ్ బాల్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి బొల్లవరం రామాంజనేయులు, స్పోర్ట్స్ ప్రమోటర్ శ్రీధర్‌రెడ్డి ,జిల్లాహాకీ అసోసియేషన్ కార్యదర్శి దాసరి సుధీర్, క్రీడా సంఘాల ప్రతినిధులు చిన్న సుంకన్న, శ్రీను, సుభాన్ పాల్గొన్నారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కర్నూలు నగరంలో క్రీడా పోటీలు నిరంతరం నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కర్నూలు నగరం క్రీడా రాజధానిగా ఎదుగుతుందని ఆయన అన్నారు. కర్నూలు నగరం నుంచి అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదిగే రోజు ఎంతో దూరంలో లేదని, ఇందుకు కర్నూలులో జరిగే క్రీడా పోటీ నిదర్శనమని వివరించారు. ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదుల్లో విద్యార్థుల రూపంలో తయారవుతుందని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రమశిక్షణ, దేహదారుఢ్యం పెరగడం తో పాటు జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కొనే సామర్థ్యం అలబడుతుందని చెప్పారు. జీవితంలో కష్టసుఖాలు, రాత్రింబవళ్లు ఎలా ఉంటాయో ఆటుపోట్లు కూడా అలాగే ఉంటాయని, క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే తత్వం అలవడి వాటిని ఎదుర్కొని జీవితంలో ముందుకు సాగే తత్వం అలబడుతుందని చెప్పారు. క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. కర్నూలు నగరంలో క్రీడల అభివృద్ధికి నిరంతరం తన వంతు సహకారం అందిస్తానని డాక్టర్ శంకర్‌శర్మ తెలిపారు.